(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;

(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;

(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/ Registrar on **22.01.2026 at 10:30 A.M.** failing the application shall be heard and decided in your absence.

Given under my hand and the seal of this Tribunal on this date: 22.01.2026
Signature of the Officer Authorized to issue summons

మహానగరంలా మారిన అరణ్యం



మొదటిపేజీ తరువాయి

నాలుగు రోజుల పాటు జరిగే శ్రీ సమ్మక్క–సారలమ్మ మేడారం మహాజాతరకు దేశం నలుమూలల నుంచి కోట్లాది భక్తులు తరలివస్తారు. "తెలంగాణ కుంభమేళా"గా, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన ఈ మహాజాతర, విశ్వాసానికి ఉన్న శక్తిని ప్రతి సారి రుజువు చేస్తుంది.

గుడి గోపురం లేని పుణ్యక్షేత్రం...

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు జిల్లా కేంద్రం నుంచి సుమారు 44 కిలోమీటర్ల దూరంలో, తాడ్వాయి మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న మేడారం గ్రామం——దట్టమైన అడవులు, కొండల మధ్య సమ్మక్క–సారలమ్మ తల్లులు కొలువై ఉన్న పవిత్ర క్షేత్రం. గుడి లేదు... గోపురం లేదు... అయినా అమ్మల రాక కోసం లక్షల కాదు, కోట్లాది మంది భక్తులు తరలివస్తున్నారు అంటే, అది వారి త్యాగానికి, ధైర్యానికి, గిరిజనుల ఆత్మగౌరవానికి అద్దం పడుతున్న విశ్వాసమే.

మొదలైన మేడారం మహాజాతర..

భక్తుల విశ్వాసాన్ని కాపాడుకుంటూ, వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా మేడారం మహాజాతర–2026ను విజయవంతంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సమగ్ర ఏర్పాట్లు చేసింది. రహదారులు, క్యూ లైన్లు, పార్కింగ్, తాగునీరు, వైద్య సేవలు, విద్యుత్, రవాణా, భద్రత వంటి అన్ని విభాగాల్లో ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టి, జాతరను వైభవంగా నిర్వహిస్తోంది. కోట్లాది భక్తులు సురక్షితంగా దర్శనం చేసుకునేలా అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోంది. వనదేవతలుగా పూజించబడే సమ్మక్క–సారలమ్మలు కేవలం ఆరాధ్యదైవాలు మాత్రమే కాదు... అన్యాయానికి ఎదిరించిన పోరాటానికి ప్రతీకలు. అందుకే మేడారం జాతర ఒక పండుగ మాత్రమే కాదు——తరతరాలుగా కొనసాగుతున్న జీవ విశ్వాసం.

పెరుగుతున్న భక్తుల తాకిడి...

వన దేవతలు శ్రీ సమ్మక్క–సారలమ్మ మహా జాతర సందర్భంగా మేడారానికి భక్తుల తాకిడి విపరీతంగా పెరిగింది. దేశం నలుమూలల నుంచి కోట్లాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. ఇంతకు ముందు జాతరకు వచ్చిన సందర్భాలతో పోలిస్తే, ఈసారి దర్శనం చాలా త్వరగా పూర్తవుతుండటంతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. భక్తుల భద్రత, సౌకర్యాలే లక్ష్యంగా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నట్లు తెలిపారు

గద్దెకు చేరిన సారలమ్మ...

మహాజాతరలోని మహా ఘట్టం మొదటి ఘట్టంగా బుధవారం సాయంత్రం కన్నెపల్లి నుంచి సారలమ్మ గద్దెకు అమ్మవారు చేరుకుంది. ఈ కీలక ఘట్టాన్ని పురస్కరించుకుని ఆలయ పూజారులు, దేవాదాయ శాఖతో పాటు వివిధ శాఖల అధికారులు విస్తృత ఏర్పాట్లు పూర్తి చేశారు. గద్దెల వద్ద ఎత్తు బంగారం సమర్పణకు దేవాదాయ శాఖ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేయగా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సులభంగా, సజావుగా దర్శనం జరిగేలా పోలీస్, వాలంటీర్లు, రెవెన్యూ తదితర శాఖలకు చెందిన అధికారులు సమన్వయంతో తమ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు.





జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కోట్లాది మంది భక్తుల కొంగు బంగారం మైన సమక్క సారలమ్మ జాతర కు భక్తుల రాక విపరీతంగా పెరిగిపోయిందని అన్నారు. ములుగు జిల్లాలో నిర్వహించే జాతర లో ప్రస్తుత సంవత్సరం అనేక మార్పులు చేసినప్పటికీ ఎక్కడ కూడా ఆదివాసుల అస్థిత్వం, ఆత్మగౌరవం, పూజ విధానం లో మార్పు లేకుండా ఏర్పాట్లు చేశామని అన్నారు. జాతర కు పెద్ద ఎత్తున వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా రోడ్డు విస్తరణ, మెరుగైన పారిశుద్ధ్య చర్యలు, విద్యుత్ దీపాలంకరణ, క్యూ లైన్ సౌకర్యాలు మెరుగయ్యాయని అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతర తీసుకొచ్చే విధానం పూజ వ్యవహారాలలో ఎటువంటి మార్పు రాలేదని అన్నారు. నాలుగు రోజులు జరిగే సమక్క సారలమ్మ జాతరకు ప్రస్తుత సంవత్సరం 40 రోజుల సరిపడా ఏర్పాట్లు చేశామని అన్నారు. భక్తులకు అవసరమైన టాయిలెట్స్, త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణకు అదనపు కార్మికులను ముందుగానే జాతర స్థలం వద్ద సిద్ధం చేశామని అన్నారు. సమక్క సారలమ్మ జాతరకు ఇప్పటి వరకు 20 లక్షల భక్తులు వచ్చారని అంచనా వేశామని అన్నారు. సమక్క సారలమ్మ జాతర కవర్ చేసే అదృష్టం పాత్రికేయులకు కలిగిందని, జాతర ఔన్నత్యం గొప్పతనాన్ని బయట ప్రపంచానికి మీడియా చాటి చెప్పాలని మంత్రి తెలిపారు. రాబోయే సమ్మక్క సారలమ్మ జాతర సమయానికి మీడియా కు సైతం పెద్ద హాల్, మెరుగైన వసతులు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు డి. ఎస్. జగన్, ఉప సంచాలకులు వెంకటేశ్వర్లు, వెంకట సురేష్ సంబంధించిన పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

దేశానికే రోల్‌మోడల్‌గా డిజాస్టర్ మేనేజ్‌మెంట్

తన కార్యాలయంలో విపత్తుల నిర్వహణా విభాగం, సర్వీసెస్, ఎస్‌డిఆర్ఎఫ్, హైడ్రా, ఐ సిసిసి విభాగాలతో సమావేశం నిర్వహించి ఎలాంటి పరికరాలను కొనుగోలు చేయాలన్న విషయంపై సుదీర్ఘంగా చర్చించారు. వరదలు, అగ్నిప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో త్వరితగతిన స్పందించడానికి ఖచ్చితమైన సమాచార వ్యవస్థ, రియల్‌టైమ్ మానిటరింగ్ సాధ్యమయ్యేలా విపత్తు ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, డ్రోన్లు, శాటిలైట్ ఆధారిత కమ్యూనికేషన్, ఆధునిక రెస్క్యూ పరికరాలు, అత్యాధునిక సెర్చ్ ఆపరేషన్ల సాంకేతికతను రెవెన్యూ?విపత్తు నిర్వహణ విభాగాలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి వెల్లడించారు. విపత్తు విభాగంలో పనిచేసేవారికి శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర స్థాయిలో డిజాస్టర్ మేనేజిమెంట్ ఆధ్వర్యంలో అత్యుత్తమ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే వాతావరణ పరిస్థితులు క్షేత్రస్థాయి వరకు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసేలా ఆయా స్థానిక పరిస్థితులను బట్టి మండల స్థాయి వరకు అడ్వాన్స్డ్ వెదర్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. భారీ వర్షాలు వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్న వారిని రక్షించడానికి ఎయిర్‌లిఫ్ట్ మెకానిజం తయారు చేసుకోవాలని ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని తరలించ దానికి 70 నుంచి 80 కిలోల బరువును ఎత్తే డ్రోన్లను కొనుగోలు చేయాలని సూచించారు. ఎయిర్ లిఫ్ట్ వ్యవస్థ సరిగాలేకపోవడం వల్ల 2024 సంవత్సరంలో నా పాలేరు నియోజవకర్గంలో వాగుల్లో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేక పోయానని ఈ సందర్భంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి రాష్ట్రంలో ఏ మారుమూల ప్రాంతంలోనైనా మాట్లాడడానికి వీలుగా సిమ్ ఆధారిత విహెచ్ ఎఫ్ రేడియో సిస్టమ్స్ అందుబాటులోకి తేవాలని సూచించారు. ఇప్పటికే ఈ వ్యవస్థ అందుబాటు లో ఉంది. వ్యవస్టను క్షేత్రస్థాయి వరకు తీసుకువెళ్లాలని సూచించారు. అలాగే హైదరాబాద్ నగరంలో హైరైజ్డ్ భవనాలలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేలా అవసరమైన పరికరాలను కొనుగోలు చేయాలని హైడ్రా కవిÖషనర్‌కు సూచించారు. 77 హైస్పీడ్ బోట్‌లను కొనుగోలు చేయాలని సూచించారు. రాష్ట్రంలో 12 ఎస్డీఆర్ఎఫ్ బ◌ందాలు ఉన్నాయని, ఒక్కో బ◌ందంలో వెయ్యిమంది వరకు ఉన్నారని వీరందరికీ ఎప్పటికప్పుడు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్, అగ్నిమాపకశాఖ డైరెక్టర్ విక్రమాన్ సింగ్, హైడ్రా కవిÖషనర్ రంగనాథ్, ఐసిసిసి డైరెక్టర్ కమల్‌హాసన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శేషాద్రి ఇండస్ట్రీస్ లిమిటెడ్ CIN: L17291TG2009PLC064849

నమోదిత కార్యాలయం : 6వ అంతస్తు, సూర్యా టవర్స్, 105, ఎస్.పి. రోడ్, సికింద్రాబాద్- 500003, ఫోన్ నెం.91-40-27843333, వెబ్‌సైట్ : www.sheshadri.in, ఇ-మెయిల్ ఐడి : info@sheshadri.in

31.12.2025 నాటికి త్రైమాసికపు మరియు తొమ్మిది నెలల ముగింపు కొరకు ఆడిట్ కాని ఆర్థిక ఫలితాల నమూనా రూ.లక్షలలో

వివరములు	త్రైమాసికపు ముగింపు			తొమ్మిది నెలల ముగింపు		సం॥ ముగింపు
	31-12-2025 (ఆడిట్ కానివి)	30-09-2025 (ఆడిట్ కానివి)	31-12-2024 (ఆడిట్ కానివి)	31-12-2025 (ఆడిట్ కానివి)	31-12-2024 (ఆడిట్ కానివి)	31-03-2025 (ఆడిట్ అయినవి)
ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికరం)	815.84	901.50	873.69	2,503.28	2,557.45	3,445.86
నికర లాభము/ (నష్టం) ప్రస్తుత కాలమునకు (పన్ను, మినహాయించబడిన మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్‌కు పూర్వము)	100.49	148.35	160.11	346.64	223.91	355.37
నికర లాభము/ (నష్టం) ప్రస్తుత కాలమునకు పన్నుకు పూర్వము (మినహాయింపు మరియు / లేదా అసాధారణ ఐటమ్స్ తరువాత)	100.49	148.35	160.11	121.63	223.91	835.33
నికర లాభము/(నష్టం) ప్రస్తుత కాలమునకు పన్నుల తరువాత (మినహాయింపు మరియు / లేదా అసాధారణ ఐటమ్స్ తరువాత)	100.49	148.35	160.11	121.63	223.91	837.21
ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయము (లాభం/ (నష్టం) కలిగియున్నది ప్రస్తుత కాలమునకు (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	100.49	148.35	160.11	121.63	223.91	837.21
ఈక్విటీ షేర్ క్యాపిటల్	495.96	495.96	495.96	495.96	495.96	495.96
రిజర్వులు (క్రితం సంవత్సరం బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రీవాల్యుయేషన్ రిజర్వు మినహాయించి)						
ఒక్కొక్క షేర్‌కు ఆదాయములు (వార్షికం కానిది)						
బేసిక్ (రూ.లలో) :	2.03	2.99	3.23	2.45	4.51	16.88
డైల్యూటెడ్ (రూ.లలో) :	2.03	2.99	3.23	2.45	4.51	16.88

గమనిక : పైన తెలిపిన విధంగా త్రైమాసికపు ముగింపు ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనాను సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్‌ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేసినారు. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్ఛ్సేంజ్ వెబ్‌సైట్ అనగా www.bseindia.com మరియు www.sheshadri.in వద్ద కూడా లభించును.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 28.01.2026

బోర్డు డైరెక్టర్ల తరపున మరియు కొరకు
శేషాద్రి ఇండస్ట్రీస్ లిమిటెడ్
జితేందర్ కుమార్ అగర్వాల్
మేనేజింగ్ డైరెక్టర్
(DIN: 00041946)

IKF Home Finance

ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఈక్వినాక్స్ బై ఫీనిక్స్-టవర్ 3,10వ అంతస్తు, డైమండ్ హిల్స్, లుంబినీ అవెన్యూ, రాయ్ దుర్గ్, గచ్చిబౌలి, హైదరాబాద్ తెలంగాణ - 500081

స్వాధీనతా ప్రకటన స్థిరాస్తి కోసం, (అనుబంధం-4) రూల్ 8(1)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి (ఇకమీదట ఐకెఎఫ్ గా రెఫర్‌చేయబడును)** అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు సదరు చట్టం లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన జారీ చేసిన **డిమాండ్ నోటీసు** ప్రకారం సంబంధిత రుణగ్రహీతలను (దిగువ తెలిపిన పేర్లు) నోటీసులో తెలిపిన రావలసిన బకాయి మొత్తం మరియు దానిపైన వడ్డీని సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్-సెక్షన్(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడ మైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు ఒకవేళ జరిపినట్లైతే **"ఐకెఎఫ్"** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

క్ర. సం.	రుణగ్రహీత(లు) / హామీదారులు రుణ ఖాతా నం.	సెక్యూర్డ్ ఆస్తులు (స్థిరాస్తి) వివరణ	డిమాండ్ నోటీసు తేది & మొత్తం	స్వాధీనత తేది
1	**Lan :- LNCHA00323-240009677** 1. శ్రీ/శ్రీమతి బలరాం దొమ్మట 2. శ్రీ/శ్రీమతి దొమ్మట విజయ అందరి నివాసం తెలంగాణ-500051 హిందూస్తాన్ కేబుల్స్ లిమిటెడ్, చిన్న చెర్లపల్లి, రంగారెడ్డి, తెలంగాణ, ఇండియా మరియు నివాసం సెయింట్ మార్క్స్ హై స్కూల్ దగ్గర, తుకారాంగేట్, సికింద్రాబాద్, హైదరాబాద్, టి.ఎస్.- 50002.	హైదరాబాద్, సికింద్రాబాద్, నార్త్ లాలాగూడ, తుకారంగేట్ లోగల 75 చ.గ.లు లేదా 62.7చ.మీ.ల. విస్తీర్ణం ఇం.నం. 10-5-779/5/ఏ/2 (పిటిఐఎన్ నం. 1181010599) గల ఆస్తి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం: ఇంటి నం. 10-5-779/1/ఏ, దక్షిణం: ఇంటి నం. 10-5-779/5/ఏ, తూర్పు: పొరుగువారి ఇల్లు, పశ్చిమం: 20 అడుగుల రోడ్డు.**	13.10.2025 రూ. 17,67,422.62 (రూపాయలు పదిహేడు లక్షల అరవై ఏడు వేల నాలుగు వందల ఇరవై రెండు మరియు పైసలు అరవై రెండు మాత్రమే)	24.01.2026
2	**Lan :- LNSRD01022-230005450** 1. శ్రీ/శ్రీమతి చింతామణి శ్యామ్. 2. శ్రీ/శ్రీమతి చింతామణి వర్ష, **అందరి నివాసం** సంగారెడ్డి దయానంద్ రోడ్, మెదక్, తెలంగాణ, ఇండియా మరియు నివాసం రంగంపేట, కుల్చారం, సంగారెడ్డి, తెలంగాణ-502381.	మెదక్ జిల్లా, కుల్చారం మండలం, రంగంపేట గ్రామం & జి.పి. లో గల 408 చ.అ.లు లేదా 45.33 చ.గ.లు. లేదా 37.90 చ.మీ.లకు సమానమైన ఆర్‌సిసి బిల్టప్ ఏరియా మరియు 198 చ.అ.లు లేదా 22.00 చ.గ.లు లేదా 18.39 చ.మీ.లకు సమానమైన ఖాళీ స్థలం అందువల్ల 606 చ.అ.లు లేదా 67.33 చ.గ.లు లేదా 56.29 చ.మీ.ల. విస్తీర్ణంనకు సమానమైన మొత్తం ఏరియా కలిగిన జి.పి. నం. 5-85/1, గల ఆర్‌సిసి షాప్ గదులు యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం: నాగరాజు బహిరంగ స్థలం, దక్షిణం: పద్మ నర్సిములు ఇల్లు, తూర్పు: సాంబ అంజయ్య ఇల్లు, పశ్చిమం: రోడ్డు.**	13.10.2025 రూ. 9,95,726.92 (రూపాయలు తొమ్మిది లక్షల తొంభై ఐదు వేల ఏడు వందల ఇరవై ఆరు మరియు పైసలు తొంభై రెండు మాత్రమే)	23.01.2026
3	**Lan :- LNECI00120-210002448** 1. శ్రీ/శ్రీమతి గునుకుల యాదగిరి 2. శ్రీ/శ్రీమతి. శశికళ గునుకుల నివాసం ప్లాట్ నంబర్ 45 సాయి నగర్ ఫేజ్-1, బడంగ్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా.	రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ మండలం, నాదర్‌గుల్ గ్రామంలో సర్వే నం. 763, 764, 768, 769 మరియు 770లలో ప్లాట్ నం. 45 లో 144 చ.గ.లు లోని యావదాస్తి **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నంబర్ 46, **దక్షిణం:** ప్లాట్ నంబర్ 44, **తూర్పు:** వెడల్పు గల రోడ్డు, **పశ్చిమం:** 20' వెడల్పు గల రోడ్డు.	13.10.2025 రూ. 21,54,685/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల యాభై నాలుగు వేల ఆరు వందల ఎనభై ఐదు మాత్రమే)	24.01.2026
4	**Lan :- LNSRD01722-230007402** 1. శ్రీ/శ్రీమతి. పాషా ఉస్మాన్ 2. శ్రీ/శ్రీమతి. బషీర్ షేక్ 3. శ్రీ/శ్రీమతి. ఫరీదా బేగం. 4. శ్రీ/శ్రీమతి. షేక్ రఫీక్. 5. శ్రీ/శ్రీమతి. షేక్ రుబీనా. నివాసం ఇంటి నం. శంకర్ పల్లి భవానీ నగర్, రంగారెడ్డి, తెలంగాణ, ఇండియా మరియు నివాసం ఇంటి నం. ప్లాట్ నం: 26, శంకర్ పల్లి, రంగారెడ్డి-501203	రంగారెడ్డి జిల్లా, శంకర్‌పల్లి మండలం, సింగాపూర్ గ్రామంలోగల సర్వే నం. 322లో 105 చ.గ.లు లేదా 27.79 చ.మీ.లకు సమానమైన ఖాళీ ప్లాట్ నం. 26 యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం. 27, దక్షిణం: ప్లాట్ నం. 25, తూర్పు: రోడ్డు, పశ్చిమం: కంది రోడ్డు.**	13.10.2025 రూ. 19,18,058.92 (రూపాయలు పంతొమ్మిది లక్షల పద్దెనిమిది వేల యాభై ఎనిమిది మరియు పైసలు తొంభై రెండు మాత్రమే)	24.01.2026
5	**Lan :- LNKOM00123-240007861** 1) శ్రీ/శ్రీమతి సాయి కుమార్ సురకాసుల, 2. సురకాసుల సాయి జ్యోత్స్న, చిరునామా మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఐడిఏ జీడిమెట్ల, రమరెడ్డి నగర్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా.	తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్‌ఎంసి సర్కిల్ పరిధిలో కుత్బుల్లాపూర్ మండలం, జీడిమెట్ల గ్రామం వద్ద గల సర్వే నెం. 292లో 50.0 చ.గ.లు లేదా 41.8 చ.మీ.ల విస్తీర్ణం గల భూమి (మొత్తం 100.0 చ.గ.లలో), నెం. 9 గల ప్లాట్ యొక్క తూర్పు భాగం యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** 80'.0" వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 14, **తూర్పు:** ప్లాట్ నెం. 10, **పడమర:** ప్లాట్ నెం. 9 భాగం.	13.10.2025 రూ. 11,77,385/- (రూపాయలు పదకొండు లక్షల డెభై ఏడు వేల మూడు వందల ఎనభై ఐదు మాత్రమే)	23.01.2026
6	**Lan :- LNDNS02922-230006838** 1. శ్రీ/శ్రీమతి సూర్య రెడ్డి ఎస్. 2. శ్రీ/శ్రీమతి యాదమ్మ ఎస్. నివాసం ప్లాట్ నెం:11 లక్ష్మి రెడ్డి వెంచర్, మల్లాపూర్ బాలాపూర్, రంగారెడ్డి, తెలంగాణ, ఇండియా **మరియు నివాసం** గ్రామకంఠం, కుర్మల్‌గూడ గ్రామం, బాలాపూర్ మండలం, హెచ్. నెం. 1- 14, బాదన్‌పేట మున్సిపల్ కార్పొరేషన్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500005.	రంగారెడ్డి జిల్లా, బడంగ్‌పేట్ మున్సిపాలిటి క్రింద బాలాపూర్ రెవెన్యూ మండలం, కుర్మల్ గూడ గ్రామంలో గల గ్రామకంఠంలో 90 చ.గ.లు లేదా 75.25 చ.మీ.ల. విస్తీర్ణం ఎసిసి రూఫ్‌తో 400 చ.అ.ల. ఫ్లింత్ ఏరియా కలిగి మున్సిపల్ నం. 1-14, అస్సెస్‌మెంట్ నం. 1177001628, గల ఇల్లు యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి ఇల్లు నం. 1-14 భాగం, దక్షిణం: పొరుగువారి ఇల్లు నం. 1-12, తూర్పు: 12' వెడల్పు రోడ్డు పడమర: పొరుగువారి ఇల్లు నం. 1-10**	13.10.2025 రూ. 15,35,857/- (రూపాయలు పదిహేను లక్షల ముప్పై ఐదు వేల ఎనిమిది వందల యాభై ఏడు మాత్రమే)	24.01.2026

తేది: 23.01.2026 / 24.01.2026
ప్రదేశం: సికింద్రాబాద్, మెదక్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి, తెలంగాణ,

సం/- అధీకృత అధికారి, ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

కూతురు స్నేహం కోసం వచ్చిన బాలికపై అఘాయిత్యం

బుగ్గారం. జనవరి 28(నినాదం):

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం సిరికొండ గ్రామంలో లోకం నివ్వరపోయే సంఘటన జరిగింది కూతురు స్నేహం కోసం వచ్చిన బాలిక పై స్నేహితురాలు తండ్రి గర్భం చేశి తల్లిని చేశాడు. వివరాల్లోకెళ్తే... సిరికొండలోని ఓ పాఠశాలలో చదువుతున్న బాలిక అదే తరగతికి చెందిన మరో బాలిక స్నేహం కోసం ఇంటికి వెళ్తూ ఉండేది ..అదే అదనగా చేసుకుని సుమారు తండ్రి వయసున్న వ్యక్తి కూతురు స్నేహం కోసం వచ్చిన బాలికపై అఘాయిత్యానికి పాల్పడడం వల్ల ఆ బాలిక గర్భం దాల్చి ప్రసవించిన ఘటన గత శుక్రవారం జరిగింది. సదరు బాలిక తండ్రి జీవనోపాధి కోసం దుబారుకి వెళ్లాడు. తల్లి కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది. వారికి ముగ్గురు కూతుళ్లు అందులో చిన్న కూతురు ఆయినా బాధితురాలు. స్థానికంగా సిరికొండలో ఓ పాఠశాలలో చదువుతుంది. ఆ బాలికకు చదువులో ఎలాంటి సందేహం ఉన్న తన స్నేహితురాలు వద్దకు వెళ్లి అడుగుతూ ఉండేది.. ఈక్రమంలో తన కూతురి స్నేహం కోసం వస్తున్న ఆ అమ్మాయిని మచ్చిగా చేసుకుని ఏం తెలియని బాలికను లొంగదీసుకుని ఇంతటి దారుణానికి ఆ కామాంధుడు ఒడిగట్టాడు. ఈ సంఘటన పట్ల పలువురు స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఒక కామాంధుడి కోరిక కోసం అభం శుభం తెలియని బాలిక గర్భం దాల్చి ప్రసవించడం పలువురిని ఆశ్చర్యపరిచింది. 9 నెలలు నిండేదాకా గర్భం తెలవకుండా బాలిక చెప్పలేని అమాయకురాలు ఎంత పసితనం, పరువు పోతుందనే భయంతో తల్లి గోప్యంగా ఉంచి కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో సంప్రదించగా వారు ససేమిరా డెలివరీ చేయమంటున్న తల్లి బతిమాలి డెలివరీ చేపించడం జరిగింది. అయినప్పటికీ ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యం చైల్డ్ వెల్ఫేర్ డెవలప్మెంట్ వారికి సమాచారం ఇవ్వడంతో ఈ సంఘటన బయటపడింది . చైల్డ్ వెల్ఫేర్ డెవలప్మెంట్ ఆఫీసర్ సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కి విషయం తెలియజేయడంతో సదరు వ్యక్తి అయినా కామాంధుడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నిందితున్ని అదుపులోకి తీసుకున్నామని ,డెలివరీ చేసిన డాక్టర్స్ ఇచ్చిన రిపోర్ట్స్ ఆధారంగా నిందితున్ని రిమాండ్ చేస్తామని ధర్మపురి సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

నిందితున్ని కఠినంగా శిక్షించాలి. అభం శుభం తెలియని అమ్మాయిపై ఇలాంటి అఘాయిత్యం చేయడం అందర్నీ భయభ్రాంతులకు గురిచేస్తుంది.

సిరికొండ ఉపసర్పంచ్ గజ్జల విజరు

పిల్లలు దేవుడితో సమానం చిన్నపిల్లపై ఇలాంటి అఘాయిత్యానికి ఒడిగట్టడం చాలా దారుణం సదరు వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

సిరికొండ సర్పంచ్ పంచిత ధర్మరాజు

మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం

ఖమ్మం,జనవరి28(నినాదం):

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక అనేది కేవలం ఒకరిద్దరి నిర్ణయం కాకూడదని, అత్యంత పారదర్శకంగా , సమిష్టిగా సాగాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆయా మున్సిపాలిటీల బాధ్యతలు చూస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు , సీనియర్ నాయకులు అందరూ కలిసి చర్చించి, ఏకాభిప్రాయంతో అభ్యర్థులను ఖరారు చేయాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో మీడియాతో మాట్లాడిన భట్టి.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అందరూ మున్సిపల్ ఎన్నికలను సీరియస్ గా తీసుకొని పార్టీ నేతలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు.అభ్యర్థుల ఎంపికలో అందరినీ కలుపుకుని పోవడం వల్ల పార్టీలో అంతర్గత విభేదాలు రాకుండా ఉంటాయని, ఇది ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలను మెరుగుపరుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా పార్టీ మండల , పట్టణ స్థాయి నాయకులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని శాసనసభ్యులకు దిశానిర్దేశం చేశారు. అభ్యర్థుల ఎంపికకు సంబంధించి భట్టి విక్రమార్క కొన్ని కీలక మార్గదర్శకాలను విడుదల చేశారు. కేవలం రాజకీయ ప్రాధాన్యతలకు కాకుండా, క్షేత్రస్థాయిలో గెలిచే సామర్థ్యం ఉన్న అభ్యర్థులకే టికెట్లు కేటాయించాలని ఆదేశించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నమ్మిన వారు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లే అభ్యర్థులపై ద◌ష్టి సారించాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న 'ఆరు గ్యారెంటీలు' , ఇతర అభివ◌ద్ధి పనులను ఓటర్లకు వివరించి, వారి మద్దతు పొందే నాయకులను గుర్తించడం ఈ ఎన్నికల్లో అత్యంత కీలమని ఆయన పునరుద్ఘాటించారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం, నామినేషన్ల స్వీకరణ ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో అభ్యర్థుల ఖరారు ప్రక్రియను వేగవంతం చేయాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్‌లో కాంగ్రెస్ అభ్యర్థులు మెజారిటీ స్థానాల్లో విజయం సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు , మున్సిపాలిటీ బాధ్యులు తదేక ద◌ష్టితో పనిచేసి, ఫిబ్రవరి 13న వెలువడే ఫలితాల్లో పార్టీ జెండా ఎగిరేలా క◌షి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ విజయాలను ఆయుధంగా మలచుకుని, ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వకుండా మున్సిపల్ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పార్టీ శ్రేణులను ఆయన ఉత్సాహపరిచారు. మున్సిపల్ ఎన్నికల్లోనూ మెజారిటీ స్థానాలు గెలిచి రాష్ట్ర అభివ◌ద్ధిని ముందుకు తీసుకెళ్తామన్నారు.. నగరాల్లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తామని చెప్పారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. న్సిపల్ ఎన్నికల్లో పొత్తుల అంశం పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ నిర్ణయం తీసుకుంటారని చెప్పారు భట్టి. తమ కేబినెట్ అంతా ఉమ్మడి కుటుంబంలా పనిచేస్తుంది.. రాష్ట్ర భవిష్యత్తే తమ లక్ష్యమని అన్నారు. ఫ్యూచర్, క్యూర్, రేర్ సమగ్ర విధానంతో తెలంగాణ రాష్ట్ర అభివ◌ద్ధి కోసం 2047 విజన్ డాక్యుమెంట్ విడుదల చేశామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి దే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తనకు కొన్ని సూచనలు చేశారని చెప్పారు. మంత్రులు తెలియజేసిన సమస్యలను తాను ముఖ్యమంత్రికి వివరించానని చెప్పారు. ప్రజాభవన్లో మంత్రుల భేటీపై కొందరు పిచ్చి భ్రమల్లో ఉండి పిచ్చి రాతలు రాస్తున్నారని ఫైర్ అయ్యారు భట్టి. మంత్రులు డిప్యూటీ సీఎంను కలవకపోతే ఇంకెవరిని కలుస్తారని ప్రశ్నించారు భట్టి.

డిప్యూటీ సీఎం అజిత్ పవార్ దుర్మరణం

ఈ ఘటనలో విమానం రెండు ముక్కలైంది. అందులోని వారంత కాలి బూడిదయ్యారు. అజిత్ పవార్.. బారామతిలో బహిరంగ సభకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు సమాచారం. ఘటనాస్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కూలిపోయి అగ్నికి ఆహుతైన విమానంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ తోపాటు, మరో ఇద్దరు సిబ్బంది ఒక పీఎసఓ, ఒక సహాయకుడు మరో ఇద్దరు పైలట్, కో‘పైలట్ మొత్తం ఐదుగురు ఉన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, విమానంలో ఉన్న ఏ ఒక్కరూ ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడలేదని డీజీసీఏ అధికారికంగా ప్రకటించింది. అజిత్ పవార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అజిత్ పవార్ వర్గం అధ్యక్షులు. మహారాష్ట్రలో అత్యధిక కాలం ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన నాయకుడు. 2024 డిసెంబరు 5 నుంచి దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా ఉన్న మహాయుతి ప్రభుత్వంలో ఏక్‌నాథ్ షిండేతో కలిసి డిప్యూటీ సీఎంగా పనిచేస్తున్నారు. ప్రమాదం వార్త తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి రక్షణ సిబ్బంది, పోలీసులు, ఫైర్ సర్వీస్ బ◌ందాలు చేరుకున్నాయి. డిప్యూటీ సీఎం విమాన ప్రమాదంలో చనిపోయారన్న వార్త తెలిసి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, మరో ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఇతర నాయకులు దిగ్భ్రా◌ంతికి గురయ్యారు. ప్రభుత్వం, ప్రతిపక్షాలు ఈ దుర్ఘటనపై తీవ్ర ఆవేదన, దిగ్భ్రా◌ంతి వ్యక్తం చేస్తున్నాయి. ప్రజలు పెద్ద ఎత్తున ఘటనాస్థలానికి చేరుకున్నారు. బారామతి నియోజకవర్గం నుంచి బలమైన బేస్ ఉన్న అజిత్ పవార్.. శరద్ పవార్ అన్నయ్య కుమారుడు. రాజకీయంగా చాలా శక్తిమంతమైన వ్యక్తిగా ఎదిగారు. ఆయన మరణంతో మహారాష్ట్ర రాజకీయాల్లో భారీ లోటు ఏర్పడిందని పలువురు రాజకీయ ప్రముఖులు చెబుతున్నారు. పవార్ మ◌తితో మహాయుతి కూటమి, బారామతి ప్రాంతీయ రాజకీయాలపై తీవ్ర ప్రభావం పడనుంది.

వికసిత్ భారత్ వైపు దేశం పయనం

న్యూఢిల్లీ,జనవరి28(నినాదం):

దేశం వికసిత్ భారత్ వైపు పయనిస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చెప్పారు. పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్లు కట్టించామని, జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు అందిస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు. 'పదేళ్లలో 25కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చాం. సామాజిక న్యాయం ప్రాతిపదికన కేంద్రం పనిచేస్తోందన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి రోజైన బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయసభల్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ...వందేభారత్, అమ◌త్ భారత్ రైళ్ల ద్వారా సేవలు విస్తరించాం. ప్రతి పౌరుడికి జీవిత బీమా కల్పించడం ప్రభుత్వ లక్ష్యం. ఆయుష్మాన్ భారత్‌తో కోట్లమందికి వైద్యసేవలందిస్తున్నాం. వరి ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ నెం1 స్థానంలో నిలిచింది. అక్వా, పాల ఉత్పత్తుల్లో భారత్ ముందంజలో ఉందని రాష్ట్రపతి వెల్లడించారు.దేశంలో స్పేస్ టూరిజం అభివ◌ద్ధికి ఎన్నో అవకాశాలున్నాయని రాష్ట్రపతి అన్నారు. భవిష్యత్‌లో అంతరిక్షంలో భారత స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని, జమ్మూకశ్మీర్‌లో అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మించామని గుర్తు చేశారు. గత 11 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివ◌ద్ధి చెందిందని రాష్ట్రపతి చెప్పారు. అవినీతి కట్టడితో ప్రభుత్వ ప్రజాధనాన్ని సద్వినియోగం చేస్తోంది. జీఎస్‌టి స్లాబ్‌ల తగ్గింపుతో దేశ ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. యూరోపియన్ యూనియన్‌తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకున్నాం. రూ.12లక్షల వార్షిక ఆదాయం వరకు ఆదాయపు పన్ను లేకుండా చేశాం. స్మార్ట్‌ఫోన్ల ఎగుమతుల్లోనూ భారత్ దూసుకెళ్తోంది. భారత్ పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతోంది. గ్రీన్ ఎనర్జీ రంగంలో భారత్‌ను పవర్ హౌస్‌గా తయారు చేస్తున్నాం. భవిష్యత్‌లో 100 గిగావాట్ల న్యూక్లియర్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యం. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి చర్యలు. వికసిత్ భారత్‌లో రైతుకు అధిక ప్రాధాన్యత ఉంటుందని రాష్ట్రపతి స్పష్టం చేశారు. గ్రామీణ ఉపాధి కల్పన కోసం జీ రామ్ జీ చట్టం తీసుకొచ్చాం. దేశాభివ◌ద్ధిలో మహిళలకు కీలక పాత్ర కల్పించాం. ఆపరేషన్ సిందూర్.. మన సైనికుల సత్తా చాటింది. భారత్‌పై దాడిచేస్తే ఏం జరుగుతుందో ప్రపంచం చూసింది. రక్షణరంగ ఉత్పత్తుల ఎగుమతి రికార్డు స్థాయిలో పెరిగింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ డిఫెన్స్ ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది. నానో చిప్‌ల తయారీపైనా భారత్ ద◌ష్టి సారించింది. మైక్రో చిప్‌ల తయారీలో స్వయంసమ◌ద్ధి సాధించాలి. ఎలక్ట్రా◌నిక్స్ పరిశ్రమలో 15లక్షల ఉద్యోగాలు స◌ష్టించగలిగాం. ముద్ర యోజన ద్వారా చిరువ్యాపారులకు భారీగా రుణాలు అందించాం. వంటి ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాల్ని రాష్ట్రపతి తన ప్రసంగంలో వెల్లడించారు.

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు నోటీసులు జారీ

హైదరాబాద్,జనవరి28(నినాదం):

తెలంగాణ రాజకీయాల్లో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల అంశంపై సుప్రీంకోర్టు సీరియస్ కావడంతో.. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వేగం పెంచారు. ఇందుకు సంబంధించి తాజాగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. ప్రస్తుతం ఈ విషయం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ నెల 30వ తేదీన ఉదయం స్పీకర్ కార్యాలయంలో హాజరు కావాలని దానం నాగేందర్‌ను ఆదేశించారు. అదేవిధంగా ఫిర్యాదు చేసిన బీఆరఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి కూడా నోటీసులు అందాయి. ఇందులో భాగంగా ఉదయం 10:30 గంటలకు బీఆరఎస్ ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరగనుండగా.. మధ్యాహ్నం 12:00 గంటలకు బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరగనుంది. ఎమ్మెల్యేల అనర్హత అంశంలో జాప్యం జరుగుతోందని భావించిన సుప్రీంకోర్టు ఈ నెల 19న స్పీకర్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. చర్యలు తీసుకోకపోతే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించిన నేపథ్యంలో, స్పీకర్ పెండింగ్‌లో ఉన్న ముగ్గురు ఎమ్మెల్యేలుదానం నాగేందర్, కడియం శ్రీహరి, డాక్టర్ సంజయ్ అంశాన్ని పరిశీలిస్తున్నారు. ఇప్పటికే అరికపూడి గాంధీ సహా మరో ఏడుగురికి 'క్లీన్ చిట' లభించిన సంగతి తెలిసిందే. అయితే మిగిలిన ఎమ్మెల్యేలతో పోలిస్తే దానం నాగేందర్ కేసు భిన్నమైనది. ఆయన బీఆరఎస్ ఎమ్మెల్యేగా ఉంటూనే 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బి'ఫామ్‌పై ఎంపీగా పోటీ చేశారు. ఇది స్పష్టమైన ఫిరాయింపు కిందకు వస్తుందని.. అందుకే ఆయనపై అనర్హత వేటు పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సమాచారం. ఒకవేళ స్పీకర్ అనర్హత వేటు వేస్తే, దానం తన ఎమ్మెల్యే పదవిని కోల్పోతారు. మరోవైపు స్పీకర్ నిర్ణయం తీసుకోకముందే.. దానం నాగేందర్ తన పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికలకు వెళ్తారనే ప్రచారం కూడా గట్టిగా సాగుతోంది. మొత్తానికి 30వ తేదీన జరిగే విచారణ తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులకు దారితీసేలా కనిపిస్తోంది.